క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కొత్తూరు: పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఆవరణలో సోనుసూద్ ఫౌండేషన్, కార్పొరేటర్ హేమ సహకారంతో స్థానిక యువకుడు బైండ్ల శివ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఎంపీటీసీ మాజీ సభ్యుడు దేవేందర్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండలు క్రమంగా పెరుగుతుండడంతో ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రయాణికులు, వాహనదారులు, ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం శివను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కోస్గి శ్రీనివాస్, రాజేందర్‌గౌడ్, తుప్పర రవీందర్, శివచారి, శ్రావన్‌కుమార్‌యాదవ్, శ్రీను, గోపాల్‌గౌడ్, రాఘవేందర్‌యాదవ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

షాబాద్: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ కోటేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో సబ్‌స్టేషన్ పరిధిలోని షాబాద్, నరేడ్లగూడ, నాగర్‌కుంట, మాచన్‌పల్లి, పోలారం, గోపిగడ్డ, సంకేపల్లిగూడ, మల్లారెడ్డిగూడ, కేశవగూడ, ముద్దెంగూడ, చర్లగూడ, ఆస్పల్లిగూడ, ఎల్గొండగూడ, మరియాపూర్ గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు గమనించి అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

కనుల పండువగా శివపూజ



పూజలో పాల్గొన్న స్వాములు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలో శనివారం ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ కనుల పండువగా జరిగింది. గురుస్వామి కమ్మరి భూపాలచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి వివిధ గ్రామాల శివస్వాములు పెద్దఎత్తున హాజరయ్యారు. శివనామ సంకీర్తనలతో చౌదరిగూడ మండల కేంద్రం మార్మోగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాగరాజు, రామకృష్ణ, దయానంద్, బుచ్చయ్య, సత్యం, చిన్నయ్య, శ్రీను, యాదయ్య, రాజు, యాదవ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ పల్లకీసేవ



పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్: పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి పల్లకీసేవకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, ప్రమోద్, సునీల్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత



విద్యార్థులతో దాత హరీశ్, సిబ్బంది

చేవెళ్ల: ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు దాతలు అందించే సహకారం మరువలేనిదని హెచ్‌ఎం లక్ష్మయ్య అన్నారు. మండలంలోని కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం హస్తేపూర్ గ్రామానికి చెందిన కిష్టాపురం హరీశ్ తన సొంత డబ్బులతో పరీక్ష ప్యాడ్లను పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా విద్యార్థులను ప్రోత్స హించేందుకు పదో తరగతిలో ఫస్ట్ ర్యాంకుకు 5వేల రూపాయలు, రెండో ర్యాంక్ వచ్చిన వారికి 2500, మూడో ర్యాంకుకు 1000 రూపాయలను అందిస్తానని ప్రకటించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ యువకులు ఉన్నారు.

తాగునీటి సమస్య రానీయొద్దు

- ఎంపీడీఓల ఆదేశం
- వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడిపై ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రత్యేకాధికారులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ అపర్ణ

షాబాద్: వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ అపర్ణ పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వేసవికాలంలో తాగునీటి సమస్యలపై అన్ని గ్రామ పంచాయతీల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని వాడే కుటుంబాలు తప్పనిసరిగా నల్లాలకు ఆన్, ఆఫ్ ఉండే విధంగా చూసుకోవాలని, తద్వారా నీరు వృథా కావన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో మోటార్లు మరమ్మతులు చేయించాలని సూచించారు. ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించి ప్రజలకు తాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల గ్రిడ్ డీఈ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ చంద్రమోహన్, గ్రిడ్ ఏఈ ప్రపుల్‌కుమార్, విద్యుత్‌శాఖ ఏఈ కోటేశ్వర్‌రావు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, హెల్పర్స్ తదితరులు ఉన్నారు.

చర్యలు తీసుకోవాలి

కొందుర్గు: వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లేడ్ చౌదరిగూడ ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ సూచించారు. ఈ సందర్భంగా శనివారం గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు, సలహాలు అందజేశారు. అదేవిధంగా మండలంలో ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సర్వేలో 9582 కుటుంబాలను గుర్తించగా.. 9479 కుటుంబాలు మాత్రమే సర్వేలో పాల్గొన్నాయని, ఇంకా 14 కుటుంబాల వారు సర్వే చేయించలేదన్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి 28వ తేదీ వరకు వివరాలు నమోదు కాలేనివారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని లేదా మండల ప్రజాపాలన దరఖాస్తు కేంద్రంలో వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు.

సమస్య రావొద్దు

శంకర్‌పల్లి: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి కొరత రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ వెంకయ్య అన్నారు. శనివారం శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటికి సంబంధించి పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు చేయించి నీటి సమస్య రాకుండా చూడాలన్నారు. అదేవిధంగా ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా నెల మాత్రమే ఉందని, పన్నుల వసూలు సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సురేశ్‌బాబు, వ్యవసాయాధికారి చైతన్య, ఎంపీఓ గిరిరాజు, డిప్యూటీ తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొందుర్గు: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకయ్య

సమగ్ర సర్వేకు మరోసారి అవకాశం

- ఎంపీడీఓ బన్సీలాల్



మాట్లాడుతున్న ఎంపీడీఓ బన్సీలాల్

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రభుత్వం మరోసారి అవకాశాన్ని కల్పించిందని ఎంపీడీఓ బన్సీలాల్ తెలిపారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణనలో పాలుపంచుకోని కుటుంబాల వివరాలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించిందన్నారు. కుల గణనలో కుటుంబ వివరాలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 040- 2111 1111కు ఫోన్ చేసినట్లయితే ఎన్యూమరేటర్ ఇంటి వద్దకే వచ్చి వివరాలను నమోదు చేసుకుంటారన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని వారు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని ఆ దరఖాస్తును మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. వివరాలను నమోదు చేసుకునేందుకు ఈ నెల 16 నుంచి 28 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొననివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వివరాలు నమోదు చేసుకోండి

కొత్తూరు: గతంలో నిర్వహించిన సర్వేలో వివరాలు నమోదు చేసుకోని వారికి మరోమారు వివరాల నమోదుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఎంపీడీఓ అరుంధతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి 28 వరకు వివరాల నమోదుకు అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రం, ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చని వివరించారు. గతంలో నమోదు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రత్యేక కౌంటర్లు

శంకర్‌పల్లి: సమగ్ర ఇంటింటి కుల, ఆర్థిక సర్వేలో పాల్గొననివారి కోసం మరొక అవకాశం కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ యోగేశ్, ఎంపీడీఓ వెంకయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వేలో పాల్గొననివారి కోసం ఈనెల 16 నుంచి 28 వరకు మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కూనంనేనిని కలిసిన భూదాన్ బాధితులు



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న భూదాన్ బాధితులు, నాయకులు

నందిగామ: గత కొన్ని రోజులుగా మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న భూదాన్ బాధితులు శనివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును హైదరాబాద్‌లో కలిసి తమ సమస్యలను వివరించారు. 1975లో తమకు ఇచ్చిన భూదాన్ భూములు తమకు కాకుండా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే తమకు న్యాయం జరిగేటట్లు సీఎంతో మాట్లాడుతానని హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాలమాకుల జంగయ్య, రవీంద్ర, పర్వతాలు, శేఖర్ రెడ్డి, రైతులు శ్రీనివాస్, యాదయ్య, పోచయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందిస్తున్న బీజేపీ యువ నాయకుడు వైభవ్‌రెడ్డి

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

- బీజేపీ మండల అధ్యక్షుడు అనంత్‌రెడ్డి

చేవెళ్ల: దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు అనంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి బీజేపీ యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి రూ.1లక్ష విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా శనివారం తంగడపల్లి గ్రామంలో వైభవ్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సత్తయ్య, రాములు, రాజు విక్రమ్‌రెడ్డి, తదితరులు దాత డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డిని అభినందిస్తూ ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇంద్రాసేనారెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, నాగరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, త్రినేత్ర, ఆనంద్‌గౌడ్, సందీప్, శ్రీకాంత్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, నితీశ్‌రెడ్డి, అఖిల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

కిష్టాపూర్‌లో హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం

మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న నూతన హనుమాన్ ఆలయానికి శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు అనంత్‌రెడ్డి రూ.50వేల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి సహకరించాలని సూచించారు.

హామీలు అమలు చేయాలి



చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చేవెళ్ల: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి తీరాలని చేవెళ్ల డివిజన్ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) అధ్యక్షుడు న్యాలట అశోక్ అన్నారు. మండలంలోని తంగడపల్లి అనుబంధ గ్రామమైన మడికట్టు గ్రామంలో శనివారం సీపీఐ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహించే చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అవుతున్నా ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ నెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు బాల్‌రెడ్డి, కృష్ణగౌడ్, సురేశ్, గణేశ్, సిద్దార్థ, శ్రీనివాస్‌రెడ్డి, శంకరయ్య, జనార్దన్, చంద్రయ్య, శ్రీనివాస్, జంగయ్య, రాఘవేందర్, రామయ్య, రఘుపతిరెడ్డి, రామయ్య, శేఖర్, దశరథ్ తదితరులు ఉన్నారు.

బొమ్మగాని ధర్మభిక్షంకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

చేవెళ్ల: ప్రజల మనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ కమ్యూనిస్టు బొమ్మగాని ధర్మభిక్షం అని గీత పనివాళ్ల సంఘం రాష్ట్ర నాయకుడు సుధాకర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం బొమ్మగాని ధర్మభిక్షం 103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పేద ప్రజలకు అండగా నిలబడి పోరాడన్నారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు మంజుల, నాయకులు శివ, సాయి, కిరణ్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

గ్రామీణ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

- సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



మాట్లాడుతున్న నాయకులు

చేవెళ్ల: డివిజన్ పరిధిలో గ్రామాల రోడ్లన్నీ అధ్వానంగా మారాయని, వాటిని పట్టించుకునే నాథుడు కరువయ్యారని సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం సీపీఎం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లుగా ఏ గ్రామానికి ప్రభుత్వాలు రోడ్డు వేసిన పాపన పోలేదన్నారు. దీంతో ఈ రోడ్లన్నీ ఇప్పుడు గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. కనీసం మరమ్మతులు కూడా చేయాలనే ఆలోచన అర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులు మరిచిపోయారన్నారు. వెంటనే గ్రామాల్లో రోడ్లను వెంటనే బాగు చేయాలని, లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం పార్టీ నాయకులు కిష్టయ్య, ప్రభాకర్‌రెడ్డి, వెంకటయ్య, సురేశ్, శ్రీనివాస్, కుమార్ తదితరులు ఉన్నారు.

రంగరాజన్‌కు పరామర్శ



రంగరాజన్‌ను పరామర్శిస్తున్న సమితి సభ్యులు

మొయినాబాద్ రూరల్: చిలుకూరు బాలాజీ అర్చకుడు రంగరాజన్‌పై దాడి మూలాలు ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ కనుసన్నల్లోనే ఉన్నాయని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చక్రవర్తి ఆరోపించారు. శనివారం ఆయన సమితి సభ్యులతో కలిసి చిలుకూరుకు వచ్చి రంగరాజన్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. వీర రాఘవరెడ్డి ఒక బ్రహ్మణుడిపై జైశ్రీరాం అని చెప్పి దాడి చేసి దాడిని రికార్డును సోషల్ మీడియాలో పోస్టు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. పరామర్శించిన వారిలో పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు మార్గదర్శి సేవాలాల్



షాబాద్: ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, తదితరులు



షాద్‌నగర్: పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి
- ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు



కొత్తూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి



షాబాద్: గిరిజనులతో కలిసి నృత్యాలు చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

షాద్‌నగర్: గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహరాజ్ మార్గాలు అందరికీ అనుసరణీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను శనివారం పట్టణంలోని టీచర్స్ కాలనీలో సేవాలాల్ ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, నాయకులు రఘునాయక్, మిట్టునాయక్, మంగులాల్ నాయక్, శ్రీను నాయక్, కొంకళ్ల చెన్నయ్య, బాబర్‌ఖాన్, ఆర్డీఓ సరిత, తహసీల్దార్ పార్థసారథి పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్య దైవం

షాబాద్: గిరిజనుల అభ్యున్నతికి పాటుపడిన ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ అని, ఆయన మార్గాలు అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మ న్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రాంసింగ్ తండా, పోతుగల్ తండాలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్‌తో కలిసి సేవాలాల్ 286వ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం గిరిజన మహిళలతో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధు సూదన్‌రెడ్డి, మద్దూరు మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచ్‌లు నరేందర్‌రెడ్డి, రవీందర్‌నాయక్, జనార్దన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, నాయకులు సుధాకర్‌గౌడ్, బాల్‌రాజ్, రాహుల్‌గుప్తా, వెంకట్‌రెడ్డి, కిషోర్‌నాయక్, ప్రభాకర్‌రెడ్డి, సూర్యగౌడ్, వేణు, బాల్యానాయక్ ఉన్నారు.

అందరికీ ఆదర్శం

కొత్తూరు: అన్ని కుల, మతాలకు సంత్ సేవాలాల్ మహరాజ్ ఆదర్శప్రాయుడని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు తండాలో శనివారం నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గం అన్ని వర్గాలకు ఆదర్శం కావాలన్నారు. ముఖ్యంగా నేటి యువత, ప్రజలు సేవాలాల్ ఆశయసాధనకు కృషి చేయాలని కోరారు. అనంతరం తండా నుంచి కొత్తూరు పట్టణం వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సోమ్లనాయక్, రవినాయక్, చందర్‌నాయక్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, సుదర్శన్‌గౌడ్, శివచారి పాల్గొన్నారు.

గిరిజన కళాశాలలో..

షాద్‌నగర్‌రూరల్: పట్టణ సమీపంలోని నూర్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనుల ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ నీతాపోలె పూలమాలలువేసి పూజలు చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సృజన, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



కొందుర్గు: ర్యాలీలో పాల్గొన్న గిరిజనులు



నందిగామ: బందోనిగూడ తండాలో వేడుకల్లో గిరిజనులు, గ్రామస్తులు



శంకర్‌పల్లి: శంకర్‌పల్లి చౌరస్తాలో..